# గత జన్మల జ్ఞాపకాలు మనల్ని వెంటాడతాయా?

ఇంగ్లాడు దేశానికి చెందిన 'బార్బొరెన్' కుటుంబం మొదటిసారిగా భారతదేశ సందర్శనకు వచ్చారు. వారు మొదటిగా ముంబాయి నగరంలో సందర్శన నిమిత్తం తిరుగుతున్నప్పుడు ఆ కుటుంబపు పెద్ద అయిన మిస్టర్ బార్బొరెన్‌కు ఆ ప్రదేశాలన్నీ అంతకు ముందునే తెలిసినట్లు అనిపించింది.

ఆయన తన భార్యతో "ఇంకా రెండు వీధులు దాటిన తరువాత మనం "డీలీస్లీ రోడ్డుకు చేరుకుంటాం!" అని అన్నాడు. ఆయన అన్నట్లుగానే అదే పేరుతో వారికి రోడ్డు ఎదురై, వారి భార్యను ఆశ్చర్యపరిచింది. ఆమెతోపాటే మిస్టర్ బార్బొరెన్ తనకు తానుగా కూడా ఎంతో ఆశ్చర్యపోయాడు.

అక్కడే డ్యూటీలో ఉన్న ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను వారు పలకరించి, ఒక ప్రదేశాన్ని చూపి "అక్కడ ఇంతకు ముందు ఏదైనా పెద్ద భవంతి, ఇంటి ముందర పెద్ద మర్రిపెట్టుతో ఉండేదా?" అని అడిగాడు. దానికి ఆ పోలీసు ఎంతో ఆశ్చర్యపోయి, "మీరు చెబుతున్నట్లు ఒక భవంతి ఉండేది! కాని అది 95 సంవత్సరాల క్రితం మాట" అని చెప్పాడు. అంతేకాకుండా "అప్పట్లో ఆ భవంతి భాన్ కుటుంబ సభ్యులకు చెందినది" అనికూడా చెప్పాడు.

ఈమాటలకు ఆ ఇద్దరు దంపతులకు షాక్ కొట్టినట్లు అయింది. ఎందుకంటే వారి త10 సంవత్సరాల బాబు పేరు 'భాన్ బార్బొరెన్'.

**– డాక్టర్ పి. అరవిందకుమార్**

Click here to get your free novaPDF Lite registration key